క్లుప్తంగా

నేడు వ్యవసాయ కార్మిక సంఘం శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న కడియం కుమార్

నాగారం : మోతె మండలం రాఘవాపురంలో బుధవారం జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియం కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు రోజువారి కూలి రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కండె భిక్షం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి.వెంకటేశ్వర్లు, సోమయ్య, ఉప్పలయ్య, పద్మ, స్వరూప, రాములమ్మ, యాదమ్మ, సైదులు, లింగయ్య, రాములు, శోభ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



మంగళితండాలో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్న పంచాయతీ కార్యదర్శి

సాక్షి ఎఫెక్ట్..

చివ్వెంల : చివ్వెంల మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యంపై పట్టింపేది అనే అంశంపై సాక్షిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మురుగు కాలువల్లో, గుంతల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సీహెచ్. మధు, రమేష్, సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

నూతనకల్ : రుణమాఫీ కాని రైతులు మండల వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ మురళీబాబు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రుణమాఫీ కాని రైతులు తమ ఆధార్‌కార్డు, సెల్ నంబర్, పట్టాదారు పాస్‌పుస్తకం, రుణం తీసుకున్న సభ్యుల వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆర్థికసాయం అందజేత



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

నూతనకల్ : నూతనకల్ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు బోయిళ్ల చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో గ్రామానికి చెందిన అతడి స్నేహితులు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.37 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు బూడిద శ్రీనివాస్‌గౌడ్, చురుకంటి చంద్రారెడ్డి, అనంతుల వెంకన్న, ఇమ్మారెడ్డి లింగారెడ్డి, బద్దం ఉదయ్‌కిరణ్, మద్దెల సురేందర్, రాజవరపు రాజశేఖర్, బూడిద సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎల్‌ఎంగా పదోన్నతి



శ్రీనుకు నియామకపత్రాన్ని అందజేస్తున్న విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్

నాగారం : మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లిలో విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మన్ (జేఎల్‌ఎం)గా పనిచేస్తున్న ఆంగోతు శ్రీను అసిస్టెంట్ లైన్‌మన్‌గా (ఏఎల్‌ఎం)గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్ ఆయనకు నియామక పత్రాన్ని అంజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

నేరేడుచర్ల : మండలంలోని జగనాతండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు రామస్వామి, మండల ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, ఉపాధ్యాయులు జమీల, పంచాయతీ కార్యదర్శి అరుణశ్రీ, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- ఊరికి దూరంగా ఉండడంతో ఆసక్తి చూపని క్రీడాకారులు
- పర్యవేక్షణ లేక క్రీడా ప్రాంగణాల్లో పెరిగిన మొక్కలు
- పంచాయతీల్లోనే క్రీడా సామగ్రి



గానుగుబండలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం

తుంగతుర్తి : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లక్షల రూపాయలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. ఈ క్రీడా ప్రాంగణాలను పాఠశాలలు, ఐకేపీ కేంద్రాల్లో, శ్మశాన వాటికలు, పల్లెప్రకృతి వనాల వద్ద ఊరికి దూరంగా ఏర్పాటు చేయడంతో గ్రామీణ క్రీడాకారులు ఆడుకోవడానికి ఆసక్తి చూపడం లేదు.

క్రీడా సామగ్రి అందజేయకపోవడంతో..

మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ఈ క్రీడా ప్రాంగణాలలో క్రీడాకారులు ఆటలు ఆడేందుకు క్రీడా సామగ్రిని కూడా ప్రభుత్వం అందజేసింది. క్రీడా సామగ్రి ఉన్నప్పటికీ నాటి ప్రజాప్రతినిధులు క్రీడాకారులకు ఇవ్వకపోవడంతో అవి ఇంకా గ్రామ పంచాయతీల్లోనే మూలుగుతున్నాయి.

స్థలాల కొరత.. అసంపూర్తి నిర్మాణాలు

మండల పరిధిలోని క్రీడా ప్రాంగణాలకు ఎలాంటి ప్రహరీలు నిర్మించకుండా కేవలం స్థలంలో నేమ్ బోర్డు మాత్రమే ఏర్పాటు చేసి వదిలేశారు. దీంతో క్రీడామైదానాల ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి దర్శనమిస్తున్నాయి. మండలంలోని క్రీడా ప్రాంగణాల్లో గ్రామీణ యువత ఆటలు ఆడిన దాఖలాలు లేవు. ధరావత్‌తండా, రావులపల్లి ఎక్స్‌రోడ్డు తండాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడానికి స్థలం లేకపోవడంతో వదిలేశారు. తుంగతుర్తిలో క్రీడా ప్రాంగణం నిర్మాణాన్ని పూర్తి చేయలేదు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆట స్థలాలు క్రీడలకు అనువుగా లేకపోవడంతో చాలావరకు క్రీడాకారులు వాటిని వినియోగించుకోవడంలేదు.

అందుబాటులోకి తేవాలి

గత ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. కానీ క్రీడా ప్రాంగణాలను అనువైన స్థలాల్లో ఏర్పాటు చేయకపోవడంతో నిరుపయోగంగా మారాయి. అధికారులు క్రీడా ప్రాంగణాల్లో సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తేవాలి. – బుర్ర శ్రీనివాస్, అన్నారం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



అనాజిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదులో పాల్గొన్న జితేందర్‌రెడ్డి, తదితరులు

పెన్‌పహాడ్ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు పీఆర్‌టీయూ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు, మాసపత్రిక సంపాదక కమిటీ సభ్యుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మోడల్ స్కూల్ అనాజిపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దోసపహాడ్ ప్రాథమికోన్నత, అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొట్లపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల, కేజీబీవీ, సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల మంజూరు, క్యాష్‌లెస్ హెల్త్ కార్డ్స్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్స్ చేపట్టాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు ఆప్షనల్ హాలిడేస్ వర్తింపు, కేర్ టేకర్‌ని ఏర్పాటు చేయడం మొదలగు సమస్యల సాధన కోసం రాష్ట్ర నాయకత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంద్యాల వినోద్, నల్ల శ్రీనివాసులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అల్లాడి సత్యనారాయణ, మామిడి వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యరగాని లింగయ్య, రాచూరి కృష్ణయ్య, మండస్ కిరణ్, నయీమ్, సతీష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఏఓల బాధ్యతల స్వీకరణ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారిగా పెందోట గణేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నాగారం మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఏఓగా పనిచేసిన మల్లారెడ్డి సూర్యాపేట టెక్నికల్ ఏఓగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఏఓ గణేష్‌ను ఏఈఓలు, రైతులు సన్మానించారు.

మద్దిరాల : మద్దిరాల మండల వ్యవసాయ అధికారిగా కంభం మల్లారెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. వ్యవసాయ అధికారి(ఏఓ) వికాస్ పాటిల్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో మల్లారెడ్డి అర్వపల్లి నుంచి మద్దిరాలకు బదిలీ అయ్యారు.

ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా గుంతలు



ముక్కుడుదేవులపల్లి స్టేజీ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంత

ఆత్మకూర్ (ఎస్) : సూర్యాపేట – దంతాలపల్లి రహదారిపై కోటి నాయక్ తండా నుంచి ముక్కుడు దేవులపల్లి శివారు వరకు అక్కడక్కడ ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. ప్రధానంగా రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలో ఈ రహదారిపై అనేక చోట్ల గుంతలు ఏర్పడుతున్నాయి. గత సంవత్సరం స్పందించిన అధికారులు రోడ్డు నిర్మాణం చేసినప్పటికీ ఈ సంవత్సరం వర్షాలకు మళ్లీ గుంతలు ఏర్పడుతున్నాయి. ఇది గమనించని ప్రయాణికులు గుంతల్లో పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ఆ గుంతలను పూడ్చివేయాలని మండల వాసులు కోరుతున్నారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



సూర్యాపేటలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట : దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డలో రాజీవ్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో..

తిరుమలగిరి : రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మూల అశోక్‌రెడ్డి, మైనార్టీ సెల్ చైర్మన్ మహ్మద్ హఫీజ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జమిలాల్, నాయకులు ఎల్సోజు నరేష్, జితేందర్, ప్రేమ్‌ప్రసాద్, పానుగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాక అమృతమల్లు, వల్లపు శ్రీనివాస్ యాదవ్, ఏలేటి శ్యాంరెడ్డి, వల్లపు రమేష్, పొన్నం వెంకన్న, జాటోత్ చెన్ను, వీరన్న, సోహెల్, బాబురావు పాల్గొన్నారు.



తిరుమలగిరి : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మద్దిరాలలో నివాళులర్పిస్తున్న నాయకులు

రాష్ట్ర మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నూతనకల్ : హైదరాబాద్‌లో ఈ నెల 31, సెప్టెంబర్ 1, 2తేదీల్లో నిర్వహించే పీఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సుజాత కోరారు. మంగళవారం చిల్పకుంట్లలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళల వైద్య, విద్య, ఉద్యోగ, వివాహ, జీవన విషయాల్లో పితృస్వామ్య ఆధిపత్య బంధాలను ప్రధాని నరేంద్రమోదీ తీసుకొస్తున్నాడని ఆమె తెలిపారు. సమాజంలో మహిళల హక్కులను, ఆచార సంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. రాష్ట్ర మహాసభలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యులు కూసు జయసుధ, మున్నా సుగుణమ్మ, జటంగి లింగమ్మ, రామతార, సోమమ్మ, వెంకమ్మ, కూసు వెంకటమ్మ, మల్లమ్మ, సవనమ్మ పాల్గొన్నారు.

హరితహారంలో నాటిన మొక్కల పరిశీలన



తిమ్మాపురంలో రహదారి వెంట నాటిన మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ పవన్‌కుమార్

అర్వపల్లి : తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ తుమ్మల పవన్‌కుమార్ కోరారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో తెలంగాణకు హరితహారంలో భాగంగా ఎస్సారెస్పీ కాలువలు, రహదారుల వెంట నాటిన మొక్కలను మంగళవారం పరిశీలించారు. అలాగే గ్రామంలో మురుగు కాలువలను, వీధులను పరిశీలించారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ప్రజలు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిలుక ఉపేందర్, ఈసీ నగేష్, పంచాయతీ కార్యదర్శి డి.నవీన్‌రెడ్డి, టీఏలు యాదమ్మ, నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న దాత కృష్ణమూర్తి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించడంతో గ్రామానికి చెందిన పాఠశాల పూర్వవిద్యార్థి బింగి కృష్ణమూర్తి ఆ పాఠశాల విద్యార్థుల కోసం స్వచ్ఛందంగా రూ.25వేల నగదు ప్రోత్సాహకం అందజేశారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత బింగి కృష్ణమూర్తి, రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ, పాఠశాల చైర్‌పర్సన్‌లు కె. వెంకటరమణ, కరుణశ్రీ, పూర్వవిద్యార్థులు రంగయ్య, రామ్మూర్తి, కొమిరెల్లి, నర్సింహ, సత్యనారాయణ, సోమయ్య, వెంకటేశ్వర్లు, జలేంధర్, నరహరి, సత్తిరెడ్డి, ఆంజనేయులు, పిచ్చయ్య, రాంబాబు, యాదయ్య, వీరేష్, కృష్ణ, నవీన్, మహేష్, శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, నరేష్, నిరంజన్, ప్రసాద్, లింగమల్లు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన అధికారులకు సన్మానం



ఆత్మకూర్ (ఎస్) : ఎంపీఓ, కార్యదర్శులను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

ఆత్మకూర్ (ఎస్) : మండల పంచాయతీ అధికారిగా పనిచేసి బదిలీపై వెళ్లిన సంజీవయ్యను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులుగా పనిచేసి ఇటీవల బదిలీల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లిన కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఏఓకు సన్మానం

మద్దిరాల : ఇటీవల మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్ బదిలీపై రాజేంద్ర నగర్‌కు వెళ్లడంతో మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ అమీన్‌సింగ్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఏఓ వికాస్ పాటిల్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్

పేద కళాకారులను ప్రభుత్వం విస్మరించొద్దు



తిరుమలగిరి : అంజన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాడిన కళాకారులను ప్రభుత్వం విస్మరించొద్దని పూలే-అంబేద్కర్ ఆశయ పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అర్వపల్లిలో మంగళవారం పూలే-అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజా పోరాట పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. మలిదశ తెలంగాణ పోరాటం మొదలైనప్పటి నుంచి రాష్ట్ర సాధన వరకు కళాకారులు తమ గళం విప్పి పోరాడారని చెప్పారు. కళాకారులను ఆదుకోవాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా లేఖ పంపారు. అలాగే గద్దర్, కారుపోతుల అంజన్నలకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కూతురు వెన్నెల, డాక్టర్ ఏపూరి సోమన్న, గిద్దె రామనర్సయ్య, సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, నక్కల సురేందర్, ఎర్ర అనుదీప్, కొండల్, బూర్గుల ప్రభాకర్, పేరాల యాదగిరి, ఆకారపు ఉపేందర్, వి.వెంకటమ్మ, సరస్వతి, మచ్చ నర్సయ్య, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కారుపోతుల అంజన్నకు ఘన నివాళి

తిరుమలగిరి : కారుపోతుల అంజన్న వర్ధంతిని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా నాయకుడు కందుకూరి సోమయ్య, దళిత బహుజనుల నాయకుడు కందుకూరి ప్రవీణ్, రాష్ట్ర నాయకులు కందుకూరి ప్రవీణ్, పోరెల్ల లక్ష్మయ్య, దుస్స రామ్మూర్తి, జేరిపోతుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో అభివాదం చేస్తున్న కళాకారులు

కంటి వైద్యశిబిరం ప్రారంభం



కందగట్లలో కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాంరెడ్డి వరూధినీ దేవి జ్ఞాపకార్థం లయన్స్ కంటి ఆస్పత్రి సూర్యాపేట సహకారంతో కందగట్ల గ్రామంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజల కోసం లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా వైద్యసేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతికి ఎడిట్ ఆప్షన్

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో ఒక్కటైన గృహజ్యోతి పథకం ఇక అర్హులందరికీ వర్తించనుంది. అయితే 200 యూనిట్ల లోపు విద్యుత్‌ను గృహజ్యోతి ద్వారా ఉచితంగా పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించగా ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీలో తప్పిదాల కారణంగా అనేక మందికి ఈ పథకం వర్తించలేదు. ఇప్పుడు ప్రభుత్వం ఈపథకం పొందని వారి కోసం ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది. దీంతో రెండు రోజుల నుంచి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తులను సరిచేస్తున్నారు. మండల వ్యాప్తంగా 6,700 గృహ విద్యుత్ కనెక్షన్‌లు ఉన్నాయి. ఇందులో 4 వేల వరకు కనెక్షన్‌లకు గృహజ్యోతి పథకం వర్తిస్తుంది. పథకం పొందని అర్హులైన వారంతా ప్రజాపాలన రశీదు, ఆధార్‌కార్డు, కరెంట్‌బిల్ రశీదులను తీసుకొని ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లాలని మండల విద్యుత్ ఏఈ వాస శ్రీకాంత్ కోరారు.

బంద్‌కు సహకరించాలి

నడిగూడెం : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం చేపట్టబోయే భారత్ బంద్‌కు సహకరించాలని పలువురు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు, మాల మహానాడు నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ వి.సరిత, ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్‌కు ముందస్తుగా వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు పసుపులేటి మల్లికార్జున్, నాయకులు గుజ్జ అంజి, ధామస్, గుండోజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలి



మాట్లాడుతున్న పేర్ల నాగయ్య

తుంగతుర్తి : ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకుడు పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 22న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గత 10ఏళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని తెలిపారు. ప్రజలను నిర్లక్ష్యం చేశారని, ప్రజా సమస్యలను పరిష్కరించకుండా దాటవేశారని అన్నారు. చివరకు అనేక రకాల హామీలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఒకటి రెండు పథకాలను మాత్రమే అమలు చేసి మిగతా సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకుడు వేర్పుల లక్ష్మన్న, పీఓడబ్ల్యూ తుంగతుర్తి డివిజన్ నాయకుడు పేర్ల మల్లమ్మ, నాయకులు మామిడి సుధాకర్, టి.మీనయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైద్యశిబిరం

చిలుకూరు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ గిరిబాబు, తహసీల్దార్ ధృవకుమార్‌లు అన్నారు. చిలుకూరు మండలంలోని జానకీనగర్‌లో ప్రజలు విషజ్వరాల బారిన పడడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం కొనసాగుతోంది. దీంతో మంగళవారం వైద్య శిబిరాన్ని పరిశీలించారు. జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, జ్యోత్స్న పాల్గొన్నారు.